కొంటె కథ

# అంచనా

"రేపు నా పెళ్ళి చూపులు. నువ్వు తప్పక రావాలి" అన్నాడు ప్రసాద్.

"అలాగే లేరా" హామీ ఇచ్చాడు ప్రాణ స్నేహితుడు సుందరమూర్తి.

కనిపించిన ప్రతి మగవాడి అందాన్ని బట్టి అతని చెల్లెలి అందాన్ని ఊహించి చెప్పేవాడు ప్రసాద్.

ఈ విషయంలో మూర్తి ఎప్పుడూ ఓడిపోతుంటాడు. "నేను ఓడిపోతే వెయ్యి రూపాయలిస్తా" అంటుండేవాడు ప్రసాద్.

మరునటి రోజు అంతా పెళ్ళి చూపులకు వెళ్ళారు.

అమ్మాయిని నెమ్మదిగా తీసికొచ్చి కూర్చోపెట్టారు.

నెమ్మదిగా తలెత్తి చూశాడు ప్రసాద్.

అక్కడ కూర్చొన్నది అమ్మాయి కాదు. అబ్బాయి.

కొంచెం నల్లగావున్నా అందవిహీనంగా మాత్రం లేడు

"ఏరా అలా అయిపోయావ్. అతను అమ్మాయి అన్న. ఆమె అందాన్ని ఊహించుకొని నచ్చిందోలేదో చెప్పు." అన్నాడు మూర్తి



శిలాప్రతిమలా కూర్చుండి పోయాడు ప్రసాద్. అప్పుడే తీసుకొచ్చిన అమ్మాయిని చూసి కనురెప్ప వేయడం మరచి పోయాడు.

అమ్మాయి బాగుండదని ఊహించుకొన్న ప్రసాద్ ఓడిపోయాడు.

"ఏరా వెయ్యిరూపాయిలిస్తావా" చెవిలో గొణిగాడు మూర్తి ఎలాగైతేనేం గెలిచాననుకుంటూ.

"పదివేలు యిస్తాను" అంటూ నాలిక కరుచుకొన్నాడు ప్రసాద్.

[మూర్తి ఎలాగైనా పందెంలో గెలవాలన్న ఉద్దేశ్యంతో ప్రసాద్‌కు కాబోయే మామగారితో కలసి నాటక మాడిన సంగతి ప్రసాద్‌కు తెలియదు పాపం ]

—గుంపర్తి శ్రీనివాసమూర్తి

అంతే కాదు. కొద్ది కాలంలో 'ఇంతింతై వటుడింతై' అన్నట్లు ఆ వెలుగు శంఖాకారంలో అలా.... అలా.... సాగుతూ అనంతంలోకి కలసి పోయింది. శూన్యమనే నల్లటి కొండలో, వెలుగుతో దొలచిన గుహలాగుంది ఆ ఆకారం ఇప్పుడు ! తను మాత్రం ఆ సొరంగపుటీవలి దరిని వున్నాడు. నూతిలో నుండి వచ్చినట్లు, ఆ సొరంగపుటద్దరి నుండి, అవ్యక్తమయిన ఓంకార శబ్దం లాంటి శబ్దం ఒకటి వినిపించ సాగింది. ఒక్కసారిగా తలలో పోటు వచ్చినట్లయింది. శరీరంలోని శక్తినంతటినీ కూడ గట్టుకొని, మనస్సుని ఆ శబ్దం వైపే కేంద్రీకరించారు మిడతంభొట్లు మేష్టారు. ఓంకారంతో మొదలయిన శబ్దం నెమ్మదిగా విశదం కావచ్చింది. "మీ భవిష్యత్తు, మీ లోకం, మీసూర్య.... నవ నోవ...." మాటలు వినబడుతున్నాయి కాని, కారు హారన్లు, రోడ్డులోని రొద, వీటిలో ఆమాటల భావం ప్రస్ఫుటమవలేదు. తమాషా ఏమిటంటే ఏదో ఆకాశంలో చూస్తూ వున్న సొరంగం నుండి వస్తూవున్న శబ్దంలా లేదని, తన అంతర్వాణి, తనని దేని గురించో హెచ్చరిస్తూన్నట్లనిపించింది.

"బాబుగారూ ! ఆఫీసుకి వచ్చేశాం" అన్న డ్రైవరు మాటలు మిడతంభొట్లు గారి ఆలోచనలకి అంతరాయం కలిగించి, అనంతపుటవధులనుండి ఈ లోకానికి తీసుకొని వచ్చేయి.

కారు దిగి, మేడమెట్లు ఎక్కి, ఆఫీసులో అడుగు పెట్టేరన్న మాటేగాని, మిడతంభొట్లుగారి మనస్సు మాత్రం మన లోకంలోకి రాలేదు. కళ్ళెం లేనిగుర్రంలా పరిపరి దిశలలో పరుగులు తీస్తోంది. ఏదో కుర్రవాడి కొంటె కూతలనే పునాదుల మీద తను నిర్మించిన ఊహాసౌధాలని తలుచుకొని తనలో తానే ఒకసారి నవ్వుకుని, ఈ లోకంలో పడ్డారు మిడతంభొట్లు, కాని నుదుటిమీద చిరు చెమట, కాళ్ళలో నీరసం, రెండోకప్పు కాఫీ కూడ ఏమీ పని చేసినట్టు లేదు. హృద్రోగం కాని రాలేదుకదా? ఎందుకయినా మంచిదని వైద్యుడికి ఫోను చేసి, అనుమానాన్ని వెల్లడి చేశారు.

"హార్టు ఎటాక్ ఎవరెవరికి ఏయే సమయాల్లో వస్తుందో నేను చెప్పలేకపోవచ్చు గాని, మీకు మాత్రం రాదని హామీ ఇవ్వగలను" బిగ్గరగా నవ్వుతూ అన్నారు డాక్టర్ శర్మ "బక్క పలచని శరీరం ధూమపానం చెయ్యరు, విస్కీ వగయిరాలు సేవించరు. మీకు హార్టు ఎటాక్ ఏమిటండి? ఎందుకయినా మంచిది. ఒకసారి ఫిజికల్ చేస్తే సరిపోతుంది. సాయంకాలం ఆఫీసుకి రండి."

డాక్టరుగారు చెప్పిన ధైర్యపు మాటలకి గుండె ధైర్యం చేసికొని ఆఫీసులో పనికిఉపక్రమించేరు మిడతంభొట్లు. కాని పనిమీదకి మనస్సు పోవడంలేదు. కాళ్ళు రెండూబల్లమీదకి వేసి, పి వెల్ ఛెయిర్ లో వెనకకి జారబడి, కళ్ళు మూసుకొని కూర్చున్నారు. అలా ఎంత సేపు కూర్చున్నారో ఆయనకే తెలియదు. ఇంతలో, కంటికెదురుగా వున్న దృక్ క్షేత్రంలో ఏవేవో వింత వింత కాంతులు కనిపించ సాగాయి. ఆ కాంతులలో నేతి దీపం అంతటి వెలుగు కనిపించింది. మళ్ళా అదే శంఖాకారం.... సొరంగం.... అనంతం! ఆ అనంతపుటావలి అంచు నుండి, మళ్ళీ అదే శబ్దం. పోతే, ప్రశాంతంగా వున్న యీ వాతావరణంలో ఆ శబ్దం స్పష్టంగా వినిపిస్తోందిప్పుడు.

"మీ ప్రపంచం బ్రహ్మాండమయిన ప్రమాదానికి లోనవుతోంది. మీ చాకచక్యం, మీ దూరదృష్టి, మీ తెలివి తేటల మీదే మీ మనుగడ ఆధారపడివుంది." అన్న మాటలు మిడతంభొట్లు గారిని ఆశ్చర్య చకితుణ్ణి చేశాయి. తనెవరితో మాట్లాడుతూనట్లు? అయినా యిప్పుడు ఈ ప్రపంచానికి వచ్చిన ఆపదఏమిటి? నిలకడలేని మనస్సు తనతో చెలగాటాలు ఆడుతున్నదా ? పొరపాటున తను కానీ ఎల్. ఎస్. డి. వంటి రసాయనిక పదార్ధాలేవీ తిన లేదుకదా! తను నిజంగా ఎవరితో నయినా మాట్లాడుతున్నాడా ? లేక తనలో తనే మాట్లాడుకుంటున్నాడా ? ఈ ప్రశ్నలకి సమాధానాలు కావాలి ?

"ఎవరు మీరు? ఎక్కడినుండిమాట్లాడుతున్నారు? నాతో ఎలా మాట్లాడు గలుగుతున్నారు?" అని ఆతృతగా అడిగారు. అహ, హఁ. అడగలేదు. అడుగుదామని అనుకుంటున్నారు. ఇంతలోనే....

"మేము మీ లోకంవాళ్ళం కానేకాము. మీసూర్యమండలానికి దరిదాపు పదకొండు